ChimataMusic.com

# ఒకేకులం.. ఒకే మతం అందరు ఒకటే!!

**చిత్రం: మా దైవం (1976)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: రాజశ్రీ**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

కాలాత్మా, సర్వభూతాత్మ, వేదాత్మా,విశ్వతోముఖః..

దీనబంధో దయాసింధో దివ్యాత్మా నమో నమః..

నమో నమః!!

ఒకే కులం ఒకే మతం అందరు ఒకటే..

అందరినీ కాపాడే దేవుడొక్కడే..

అందులకే ఆతనికి తలవంచాలి..

అనుదినమూ ఆ దేవుని పూజించాలి!!

ఒకే కులం ఒకే మతం అందరు ఒకటే..

అందరినీ కాపాడే దేవుడొక్కడే..

అందులకే ఆతనికి తలవంచాలి..

అనుదినమూ ఆ దేవుని పూజించాలి!!

**ఒకే కులం ఒకే మతం అందరు ఒకటే!!**

**చరణం 1:**

భగవంతుని ప్రతిరూపం కరుణ యందురు..

ఆ కరుణతో భగవంతుని చూడమందురు..

భగవంతుని ప్రతిరూపం కరుణ యందురు..

ఆ కరుణతో భగవంతుని చూడమందురు..

కరుణయే మనిషికి దేవుని వరమూ..

అది పరుల ఎడల చూపినపుడె బ్రతుకు ధన్యము!!

**ఒకే కులం ఒకే మతం అందరు ఒకటే!!**

**చరణం 2:**

పాపాలకు వేనవేలు దారులున్నవి..

ధర్మ గోపురానికొక్కటే ద్వారమున్నదీ..

పాపాలకు వేనవేలు దారులున్నవి..

ధర్మ గోపురానికొక్కటే ద్వారమున్నదీ..

నీతియే ఊపిరిగా నిలపాలీ..

న్యాయమే బాటగా సాగాలి!!

ఒకే కులం ఒకే మతం అందరు ఒకటే!!

**చరణం 3:**

చెడును చూడకూ.. చెడు పనులు చేయకు..

చెడు పలుకులు నీ నోట మాటలాడకు..

చెడును చూడకూ.. చెడు పనులు చేయకు..

చెడు పలుకులు నీ నోట మాటలాడకు..

పగయే నీ శత్రువనీ నిజం తెలుసుకో..

ప్రేమతో పగను గెలిచి బ్రతుకు దిద్దుకో..

మన బాపూజీ మాట నిలుపుకో!!

ఒకే కులం ఒకే మతం అందరు ఒకటే..

అందరినీ కాపాడే దేవుడొక్కడే..

అందులకే ఆతనికి తలవంచాలి..

అనుదినమూ ఆ దేవుని పూజించాలి!!

ఒకే కులం ఒకే మతం అందరు ఒకటే!!